
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
వనపర్తి
జిల్లా వార్తలు
గురువారం 4 ఏప్రిల్ 2024
రంజాన్ వేళలు గురువారం(ఇఫ్తార్-6:37), శుక్రవారం (సహర్-4:47)





మహబూబ్‌నగర్‌లో మధ్యాహ్నం వేళ నిర్మానుష్యంగా మారిన ప్రధాన రహదారి

అడ్డగోలు దందా



ధర్మాపూర్ శివారులోని వెంచరులో గత మార్చిలో రాళ్లు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

- ధర్మాపూర్ శివారులో పది ఎకరాల్లో అక్రమ వెంచర్
- డీటీసీపీ, నాలా కన్వర్షన్ లేకుండానే ప్లాట్ల విక్రయాలు
- 2018 నుంచి అక్రమ లే అవుట్లలో విక్రయాలపై నిషేధం
- కానీ రిజిస్ట్రేషన్ అధికారులతో కుమ్మక్కు.. యథేచ్ఛగా వ్యాపారం
- పంచాయతీ అధికారులు రాళ్లు తొలగించినా బెదరని రియల్ ఎస్టేట్ వ్యాపారులు
- ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి భవిష్యత్‌లో ఇబ్బందులు



ట్రాక్టర్లతో రాళ్లు తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నిబంధనలు పాటించడం అవసరం లేదు.. సరైన పత్రాలు పొందాల్సిన పని లేదు.. కాస్త రాజకీయ పలుకుబడి, ఇంకాస్త అధికారుల పరిచయం ఉంటే చాలు ఎంతటి అక్రమ దందానైనా యథేచ్ఛగా నిర్వహించవచ్చు. అనుమతులు లేని వెంచర్లలో క్రయవిక్రయాలను ప్రభుత్వం నిషేధించిన తర్వాత కూడా రిజిస్ట్రేషన్ అధికారులు ఆ వెంచర్లలో ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేయడం ఇందుకు నిదర్శనం.. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం శివారులో ధర్మాపూర్ పంచాయతీ ఉంది. టౌన్ పరిధి ముగిసిన వెంటనే వచ్చే మొదటి పంచాయతీ కావడంతో ఇక్కడి భూములకు రెక్కలొచ్చాయి. అలాగే రాయిచూర్ ప్రధాన రహదారి కూడా ఉండటంతో వాణిజ్య అవసరాలకు ఇక్కడ భూములు కొంటున్నారు. ఇక్కడ రోడ్డుకు లోపలివైపే గజం విలువ దాదాపు రూ.5 వేల పైనే ఉంది. దీంతో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్కడ భూములను కొనుగోలు చేశారు. 2018లో రైతుల నుంచి భూమికి అగ్రిమెంట్ చేసుకుని, కచ్చా లే అవుట్ వేశారు. అప్పటికే ఎల్‌ఆర్‌ఎస్ అమల్లోకి వచ్చి.. అనధికారిక లే అవుట్లు వేయకూడదని, అప్పటికే వేసిన వాటినీ క్రయావిక్రయాలు చేయొద్దని ఆదేశాలు వచ్చాయి. కానీ అదే సమయంలో వెంచర్ వేసిన ఈ ప్రబుద్ధులు.. క్రయవిక్రయాలు చేశారు. నిబంధనల ప్రకారం అసలు రిజిస్ట్రేషన్ చేయకూడదు. కానీ పది ఎకరాల్లో అనుమతులు లేకుండా వెంచర్లు వేసి, ప్లాట్లను విక్రయించారు. 2018 సంవత్సరం నుంచి రాష్ట్ర ప్రభుత్వం జీపీ లే అవుట్లను పూర్తిగా నిషేధించింది. అటు గ్రామ పంచాయతీ అయినా.. ఇటు మునిసిపాలిటీ పరిధి అయినా సరే కచ్చితంగా డీటీసీపీ అప్రూవల్ చేయాల్సిందే. జీపీ లే అవుట్లు ఉన్నప్పుడు అడ్డగోలు దందా చేసిన రియల్ వ్యాపారులకు డీటీసీపీ కొరకరాని కొయ్యగా మారింది. ఒకరకంగా రియల్ ఎస్టేట్ ప్రభావం కొంత తగ్గడానికి కూడా ఇదే కారణంగా చెప్పొచ్చు. అయితే ఈ వెంచర్ వేసిన నిర్వాహకులకు కొంత రాజకీయ పలుకుబడి ఉండటంతో నిబంధనలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. రూ. కోట్లాది రూపాయాలు విలువ చేసే ప్లాట్లను నిబంధనలకు విరుద్ధంగా విక్రయించారు.

ఐదెకరాల చొప్పున వెంచర్లు..

ధర్మాపూర్ శివారులో జాతీయ రహదారి 167 సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కనే 231, 232 సర్వే నెంబర్లు ఉన్నాయి. ఇది పట్టణ శివారు ప్రాంతం కావడంతో ఇక్కడి భూములకు డిమాండ్ ఉంది. 231 సర్వే నెంబర్‌లో మొత్తం 14.29 ఎకరాల భూమి ఉండగా.. 232లో మొత్తం 18.36 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో మహబూబ్‌నగర్ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు 2018లో సుమారు ఐదు ఎకరాల భూమిని రైతు వద్ద అగ్రిమెంట్ చేసుకున్నారు. 2019లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దాన్ని వెంచర్‌గా వేసి, ప్లాట్లు విక్రయించారు. అయితే అదే సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ఎల్‌ఆర్‌ఎస్ తీసుకువచ్చి.. అనుమతి లేని వెంచర్లలో ప్లాట్ల క్రయావిక్రయాలను నిషేధించింది. అయినా ఈ వెంచర్‌లో మాత్రం ప్లాట్లు యథేచ్ఛగా విక్రయించారు. కారణం సదరు రియల్ వ్యాపారులకు రాజకీయ పలుకుబడితో పాటు అధికారుల సహకారం లభించడమేనని తెలుస్తోంది. అలాగే ఏదైనా వెంచర్ వేయాలంటే ఆ భూమిని ముందుగా నాలా(నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ అసెస్‌మెంట్ యాక్ట్)గా కన్వర్షన్ చేయించాలి. అప్పుడే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించుకోవాల్సి ఉంటుంది. కానీ ఈ వ్యాపారులు కొనుగోలు చేసిన ఆ భూమిని నాలా కన్వర్షన్ చేయలేదు. ఆ రెండు సర్వే నెంబర్లలో కేవలం కొంత భూమికి మాత్రమే నాలా కన్వర్షన్ జరిగింది. అది ఈ వెంచర్‌లో లేని వ్యక్తుల భూములు కావడం విశేషం. అలాగే 2022లో మరో ఐదెకరాల భూమిని ఇదే సర్వే నెంబర్ల పరిధిలో కొనుగోలు చేశారు. దాన్ని కూడా వెంచర్‌గా లే అవుట్ నిర్దేశించుకుని.. ప్లాట్ల క్రయావిక్రయాలు చేస్తున్నారు. మొత్తం పదెకరాల విస్తీర్ణంలో మెజారిటీ ప్లాట్ల విక్రయాలు పూర్తయ్యాయి. ఎకరాకు కనీసం 20 ప్లాట్లు వస్తాయనుకున్నా.. దాదాపు 200 ప్లాట్లలో మెజారిటీ అమ్మకాలు జరిపారు. నిబంధనల ప్రకారం అయితే డీటీసీపీ లే అవుట్ ఉంటేనే క్రయావిక్రయాలు చేయాలి. ఆ అనుమతులు పొందాలంటే నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందే. దీనివల్ల లాభం తక్కువగా ఉంటుందని ఈ దందాను వారు ఎంచుకున్నారని చెప్పొచ్చు.

రాళ్లు తొలగించినా మారని తీరు..

పంచాయతీ అయినా.. మునిసిపాలిటీ అయినా.. రియల్ ఎస్టేట్ వెంచర్ వేయాలంటే కచ్చితంగా వాటికి 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయాలి. అలాగే వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు వినియోగించుకుంటున్న క్రమంలో నాలా కన్వర్షన్ చేయాల్సి ఉంటుంది. అలాగే డీటీసీపీ అనుమతులు(గతంలో అయితే జీపీ అనుమతులు) తీసుకోవాల్సి ఉంటుంది. పంచాయతీ తీర్మానం చేసిన తర్వాతనే అనుమతులు ఇవ్వాలి. దానివల్ల భవిష్యత్‌లో అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి పార్కు, స్కూల్, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. కానీ ఈ వెంచర్‌లో జీపీకి పదిశాతం స్థలం వదల్లేదు. మొత్తం భూమిలో కేవలం రోడ్లకు స్థలం వదిలి ప్లాట్లు చేసి విక్రయించారు. దీనికి అనుమతి లేదని పంచాయతీ ఆధ్వర్యంలో పలుమార్లు రాళ్లు తొలగించారు. పంచాయతీలో అనుమతి లేని వెంచర్‌పై తీర్మానం కూడా చేశారు. కానీ సదరు వ్యాపారులు ఏమాత్రం లెక్క చేయకుండా రాళ్లు తొలగిస్తే మళ్లీ పాతుకుని, యథేచ్ఛగా ప్లాట్ల అమ్మకాలు చేపడుతునానరు. దాంతో అధికారులే అవ్వాక్కవుతున్నారు. గతంలో ఇది అనుమతి లేని వెంచర్ అని బోర్డు పాతారు. ఆ బోర్డును కూడా తొలగించారు. అదే సమయంలో పంచాయతీ పాలకవర్గం ఉండటంతో కొందరు ప్లాట్లు కొనుగోలు చేసిన వారు పాలకవర్గ సభ్యులను, అధికారులను అడుగగా ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు రావని, అనుమతి లేకుండా వెంచర్ వేశారని చెప్పారు.

రాళ్లు తొలగించాం

ధర్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 231, 232లో అక్రమ వెంచర్ ఏర్పాటు చేశారని మా దృష్టికి వచ్చింది. పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఆ రాళ్లను తొలగించి, పంచాయతీ కార్యాలయం వద్ద వేశాం. ఆ సర్వే నెంబర్‌లో వెంచర్లకు డీటీసీపీ, గ్రామ పంచాయతీ అనుమతులు లేవు. నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు వేస్తే చర్యలు తీసుకుంటాం.

- నరేందర్‌రెడ్డి, ఎంపీవో, మహబూబ్‌నగర్ రూరల్ మండలం

ప్లాట్ల కొనుగోలుదారులకు ఇబ్బంది

మా గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 231, 232లో అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేసి.. ప్లాట్లను విక్రయించారు. అవి అనుమతులు లేవని గుర్తించి, రాళ్లు తొలగించి, అక్రమ వెంచర్ అని బోర్డు పాతించాం. కానీ అది తొలగించారు. కొందరు ప్లాట్ల కొనుగోలుదారులు వచ్చి మమ్మల్ని అడిగినప్పుడు కూడా వారికి అనుమతులు లేని వెంచర్ అనే చెప్పాం. ఇప్పుడు మా పదవీకాలం పూర్తయ్యింది. మేము ఉన్న సమయంలో కొంత అడ్డుకునే ప్రయత్నం చేశాం. ఇప్పుడు అధికారులే అడ్డుకుని.. సరైన చర్యలు తీసుకోవాలి.

- శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్, ధర్మాపూర్

ఎండ ప్రచండం

- ఉమ్మడి జిల్లాలో భానుడి ప్రతాపం
- గద్వాల, అయిజలో 43.2 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదు

గద్వాల/నారాయణపేట/మహబూబ్‌నగర్/వనపర్తి అర్బన్/నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 3 : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఎండలు మండుతున్నాయి.. ఉదయం 9 గంటల నుంచే ఎండ వేడిమికి ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. బుధవారం రోడ్లన్నీ నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. వివిధ పనుల నిమిత్తం బయటకు వెళ్లిన వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి తాపం నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానీయాలు తాగుతూ కానవచ్చారు. విపరీతమైన ఎండతో అల్లాడుతున్న జనాలకు చెట్టు కనిపిస్తే చెట్టు కిందికెళ్లి హమ్మయ్యా అంటూ ఆ చల్లదనంతో సేదతీరుతున్నారు. అలాంటి ఉపశమనం తన ఆటో ఎక్కిన ప్రయాణికులకు కలగాలని మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ మండలం వేపూర్‌కు చెందిన కుమ్మరి శ్రీనివాసులు అనే ఆటో డ్రైవర్ పాలమూరు పట్టణంలో నడిపే తన ఆటోపై పందిరి వేసి నడుపుతున్నాడు. మండుటెండల్లో ఆటోలో ప్రయాణించినా భానుడు సెగ తగులుతూనే ఉంటుంది. అందుకే శ్రీనివాసులు ఆటోపై కానుగ ఆకుతో పందిరి వేశాడు. ప్రతీ మూడ్రోజులకు ఓ సారి ఈ ఆకును మార్చి కొత్తగా ఆకు వేసుకువస్తానని చెబుతున్నాడు. ఆ ఆటో ప్రయాణికులను ఆకర్షించడంతో పాటు తమ ఆరోగ్యరీత్యా ఆటో ఎక్కే వారి సంఖ్య పెరుగుతుండటంతో అటు ఆటోడ్రైవర్, ఇటు ప్రయాణికులు ఇద్దరూ ప్రయోజనం పొందుతున్నారు. జోగుళాంబ గద్వాల జిల్లాలో భానుడు భగభగమంటున్నాడు. జిల్లా అంతటా 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటగా గద్వాల, అయిజలో 43.2 దాటింది. అలంపూర్‌లో 42.8 డిగ్రీలు, వడ్డేపల్లిలో 42.7 డిగ్రీలు, ధరూర్‌లో 42.5 డిగ్రీలు, కేటీదొడ్డిలో 42, రాజోలిలో 41.7, ఇటిక్యాలలో 41.5, మల్దకల్‌లో 40.8, ఉండవెల్లిలో 40.6, మానవపాడులో 40.4, గట్టులో మాత్రం 39.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కనిష్ఠ విలువలు మాత్రం గద్వాలలో 28 డిగ్రీలు ఉండగా మిగతా అన్ని మండలాలలో 25 డిగ్రీల వరకు ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని కిష్టంపల్లిలో 42.9 డిగ్రీలు గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. కొల్లాపూర్‌లో 42.6 డిగ్రీలు, చారకొండలో 41.8, బిజినేపల్లిలో 41.6, పెంట్లవెల్లిలో 40.9, తాడూరులో 40.5, ఉప్పునుంతలలో 40.2, పెద్దకొత్తపల్లిలో 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నారాయణపేటలో గరిష్ఠంగా 41 డిగ్రీలు నమోదు కాగా, కనిష్ఠంగా 27 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నారాయణపేట జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. మహబూబ్‌నగర్‌లో గరిష్ఠం 40.5, కనిష్ఠం 27.6 డిగ్రీలు నమోదైంది. వనపర్తిలో గరిష్ఠ ఉష్ణోగ్రత 39 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 26 డిగ్రీలు నమోదైంది.



ఎండకు స్కూటీపై స్కార్ఫ్ కట్టుకొని వెళ్తున్న మహిళ

ఓట్లడిగే హక్కు లేదు

- బీఆర్‌ఎస్, బీజేపీలు ఆ హక్కును కోల్పోయాయి: మంత్రి జూపల్లి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి

కందనూలు, ఏప్రిల్ 3: ప్రజా సమస్యలు పట్టని బీఆర్‌ఎస్‌కు, మత రాజకీయాలు చేసే బీజేపీ ఓట్లడిగే నైతిక హక్కును కోల్పోయాయని రాష్ట్ర ఎక్సైజ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పార్టీ పార్లమెంట్ బూత్ స్థాయి ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి జూపల్లి మాట్లాడారు. బీఆర్‌ఎస్ పదేళ్ల పరిపాలనలో ఏనాడూ పంట నష్టం గురించి పట్టించుకోలేదన్నారు. రైతు రుణమాఫీ, పంట నష్ట పరిహారం చెల్లించిన ఘనత గత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ధనిక రాష్ట్రమని చెప్పిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని విమర్శించారు. బీఆర్‌ఎస్ పాలనలో ఆంధ్ర ప్రభుత్వం కృష్ణా జలాలను తరలించుకుపోతుంటే నోరు మెదపని కేసీఆర్‌కు నేడు కరువు గురించి మాట్లాడే నైతికత లేదన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు పార్టీలు మారి టికెట్ తెచ్చుకున్నారని, వారికి అధికార దాహం తప్ప ప్రజా సమస్యలు పట్టవన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి నలభై ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన వారన్నారు. ఎన్నికల్లో మల్లు రవిని భారీ మెజారిటీ గెలిపించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఎంపీ అభ్యర్థి మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేష్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, తూడి మేఘారెడ్డి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, గద్వాల జడ్పీటీసీ సభ్యురాలు సరిత, జడ్పీ మాజీ చైర్మన్ బాస్కర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, చారకొండ వెంకటేష్ పాల్గొన్నారు.

రైతు సరకు భద్రమేనా?

- కోల్డ్ స్టోరేజీల్లో పాటించని భద్రతా ప్రమాణాలు
- అగ్ని ప్రమాదాల నివారణకు అందుబాటులో లేని నీరు
- జోగుళాంబ గద్వాల జిల్లాలోని గిడ్డంగుల్లో మిర్చి స్టోరేజ్
- పెబ్బేరు ఘటన నేపథ్యంలో ఆందోళనలో రైతులు



అలంపూర్‌లోని ఓ శీతల గిడ్డంగి ముందు మిర్చిని నిల్వ ఉంచేందుకు బారులు తీరిన వాహనాలు

అలంపూర్ చౌరస్తా, ఏప్రిల్ 3: వనపర్తి జిల్లా పెబ్బేరు వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని మార్కెటింగ్ శాఖ గోదాంలో భారీ అగ్ని ప్రమాదం జరిగి.. ధాన్యం, గన్నీ బ్యాగులు దగ్ధమైన నేపథ్యంలో.. జోగుళాంబ గద్వాల జిల్లాలోని శీతల గిడ్డంగుల్లో రైతులు దాచుకున్న మిర్చి భద్రతపై సందిగ్ధం నెలకొంది. ఒకటి రెండు మినహా మిగతా వాటిలో అగ్నిమాపక నియంత్రణ చర్యలు అరకొరగానే ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లాలో ఈ ఏడాది మిర్చిని అధికంగా సాగు చేశారు. ఆశించిన దిగుబడి రాకపోవడం, అదే సమయంలో ధరలు వీపరీతంగా తగ్గడంతో ధర ఉన్నప్పుడు అమ్ముకుందామన్న ఉద్దేశంతో రైతులు సరుకును శీతల గిడ్డంగులలో దాచుకున్నారు. అలంపూర్ నియోజకవర్గంలో ఏడు శీతల గిడ్డంగులు ఉన్నాయి. వాటిలో భద్రత, అగ్నిమాపక నియంత్రణ ఏర్పాట్లు లేకపోవడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బీమాకు ధీమా ఏదీ?

రైతు ధాన్యానికి అద్దె కాకుండా బీమా కోసం బస్తాకు రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తారు. కానీ అందుకు సంబంధించి రైతుకు ఎలాంటి ధ్రువపత్రం ఇవ్వడం లేదు. దీని వల్ల గిడ్డంగుల్లో ఎప్పుడైనా అగ్ని ప్రమాదం జరిగి.. సరుకు దెబ్బతింటే బీమా పరిహారం గిడ్డంగి యాజమాన్యానికి వెళ్తుంది. 2013లో కర్ణాటక రాష్ట్రం బళ్లారిలోని సాయి బాలాజీ శీతల గిడ్డంగిలో అగ్ని ప్రమాదం జరిగి కొన్ని లక్షల బస్తాలు అగ్నికి ఆహుతయ్యాయి. అందులో మానవపాడు మండలం చెన్నిపాడు గ్రామానికి చెందిన రైతులు సీతారామిరెడ్డి, శాంతన్న, అనంతేశ్వరరెడ్డి, సుబ్బారెడ్డి, రుక్కురెడ్డి తదితరులు నిల్వ ఉంచుకున్న రూ.కోటి విలువైన మిర్చి కాలిపోయింది. దాంతో రైతులు వెళ్లి వారిని అడిగితే అక్కడి అధికారులు మీ బస్తాలపై బీమా లేదని పంపించేశారు. దాంతో రైతులంతా కలిసి గిడ్డంగి ఎదుట ఆందోళన చేస్తే కేవలం పది శాతం పరిహారం చెల్లించేందుకు ఒప్పుకున్నారు. ఆ పరిహారం కుడా నేటికీ అందలేదని రైతులు అంటున్నారు. శీతల గిడ్డంగుల వద్ద ప్రమాదాలు జరిగినప్పుడు మంటలు ఆర్పేందుకు వాటర్ స్టోరేజ్ ఉండాలి. ఆ వాటర్‌ను తోడటానికి అవసరమైన మోటార్లు, ప్రతీ గదికి పైపులైన్లు ఉండాలి. తర్వాత కార్బన్‌డయాక్సైడ్ సిలిండర్లు ఉండాలి. వాటి నిర్వహణను చెక్ చేయకపోడంతో అవి పని చేస్తాయో లేదో కూడా తెలియడం లేదు. అన్ని చోట్లా ఆ సౌకర్యాలు లేవు. పెబ్బేరు అగ్ని ప్రమాదం నేపథ్యంలో అధికారులు శీతల గిడ్డంగుల్లోని భద్రతా ప్రమాణాలను తనిఖీ చేయాలని రైతు సంఘాల నాయకులు, రైతులు కోరుతున్నారు.

ఇష్టారాజ్యంగా ధరలు

రైతు ధాన్యం పండించిన సమాయనికి సరైన ధర లేకపోతే ధర ఉన్నప్పుడు అమ్ముకునేందుకు దానిని కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ ఉంచుకుంటాడు. ఇందుకోసం ఏడాది మొత్తానికి బస్తా చొప్పున కోల్డ్ స్టోరేజీ నిర్వాహకులు రైతు నుంచి అద్దె తీసుకుంటారు. సాధారణంగా కోల్డ్ స్టోరేజీలన్నీ రైతుల నుంచి వసూలు చేసే ధరపై తీర్మానం చేసి జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు పెట్టుకోవాలి. అప్పుడు అధికారులు రైతు సంఘాలతో చర్చించి నిర్ణయించిన ధరకే రైతుల నుంచి అద్దె వసూలు చేయాలి. గతంలో ఒక్కో బస్తాకు రూ.80 నుంచి రూ.100లోపే తీసుకునేవారు. ప్రస్తుతం ఒకటి రెండు మినహా మిగతా గిడ్డంగులన్నీ అధికంగా రూ.150 నుంచి రూ.200 వరకు ధర వసూలు చేస్తున్నారు. హమాలీ ఖర్చు కూడా బాగా పెంచారని రైతు సంఘాల నాయకులు అంటున్నారు.

బీమా లేదని పరిహారం ఇవ్వలేదు

నేను 2013-14లో కర్ణాటకలోని ఓ కోల్డ్ స్టోరేజీలో మిర్చి పంటను నిల్వ ఉంచుకున్నా. ఆరు నెలల్లోపే విద్యుదాఘాతంతో గిడ్డంగి కాలిపోయింది. నాకు సుమారు రూ.25 లక్షల మేర నష్టం వాటిల్లింది. అక్కడి ప్రభుత్వాన్ని పరిహారం అడిగితే మా పేర్లపై భీమ లేని కారణంగా పరిహారం రాదని చెప్పారు. యాజమాన్యాన్ని అడిగితే పదిశాతం ఇస్తామని నేటికీ ఇవ్వలేదు.

- రైతు ముల్కి సీతారామిరెడ్డి, చెన్నిపాడు గ్రామం

ఈనామ్ ప్రకారం కొనుగోలు చేయాలి

గిడ్డంగుల నిర్వాహకులు కరెంటు చార్జీలను తగ్గించుకునేందుకు రాత్రి సమయల్లో ఏసీ నిలిపేస్తున్నారు. దీని వల్ల సరుకు బూజు పట్టి, చెడిపోయే అవకాశం ఉంది. బీమా డబ్బులు కట్టినా.. పత్రాలు ఇవ్వడంలేదు. గోదాంల వద్ద వారికి అనుకులంగా ఉన్న ఇద్దరు.. ముగ్గురు వ్యాపారులే ఉండటంతో గిట్టుబాటు ధర లభించడం లేదు. గిడ్డంగుల వద్ద ఈనామ్ ప్రకారం కొనుగోళ్లు జరిగితేనే రైతుకు న్యాయం జరుగుతుంది.

- మిర్చి బస్తాలు నిలువ ఉంచుకున్న ఓ రైతు

చర్యలు తీసుకుంటాం

కోల్డ్ స్టోరేజీలలో రైతులకు అన్యాయం జరుగుతున్న మాట వాస్తవమే. నిబంధనలు పాటించకపోయినా, అధిక అద్దె వసూలు చేసినా విచారణ చేసిన చర్యలు తీసుకుంటాం. సరైన ఏసీ విడుదల చేయకపోయిన వాటిపై నిఘా ఉంచుతాం.

- పుష్పమ్మ, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అధికారి, గద్వాల జిల్లా

అబద్ధపు హామీల కాంగ్రెస్‌ను ఓడించాలి

- బీఆర్‌ఎస్ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్

వనపర్తి రూరల్, ఏప్రిల్ 3 : రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో వంద రోజుల అబద్ధాల కాంగ్రెస్‌ను ఓడించాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పదేళ్ల నిజమైన పాలన అందించిన బీఆర్‌ఎస్‌కు మధ్య జరిగే ఎన్నికలు ఇవని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో అబద్ధపు హామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను నమ్మి ఓట్లేసిన ప్రజలు వంద రోజుల్లోనే మోసపోయారన్నారు. గత పదేళ్ల తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు ఇప్పుడు కోరుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిపక్ష పార్టీ నాయకులను బెదిరించి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. గతంలో ఎంపీ, ఎమ్మెల్యేగా పని చేసిన మల్లు రవి ఈ ప్రాంతానికి చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ ఎంపీగా గెలిచి, పార్టీ మారిన రాములు ఐదేళ్లలో పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నలు కేవలం ఆరు మాత్రమేనన్నారు. ఆయన కుమారుడిని బీజేపీ ఎంపీగా గెలిపిస్తే 600 ప్రశ్నలు అడుగగలడా? అని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌ను ఖాళీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనడం తెలంగాణ ఉద్యమకారులను అవమానించడమేనన్నారు.

రూ.5,33,610 పట్టివేత

- కానుకుర్తి, గుడెబల్లూరు, నందిన్నె చెక్‌పోస్టుల వద్ద తనిఖీల్లో పట్టుకున్న పోలీసులు



గుడెబల్లూరు చెక్‌పోస్టు వద్ద పట్టుబడిన నగదు

దామరగిద్ద/నారాయణపేట /కేటీదొడ్డి, ఏప్రిల్ 3: పార్లమెంటు ఎన్నికల కోడ్ అమల్లో భాగంగా నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లో పోలీసులు బుధవారం రూ.5,33,610 నగదును స్వాధీనం చేసుకున్నారు. దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలోని కానుకుర్తి చెక్‌పోస్టు దగ్గర పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలు వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రాయచూరు నుంచి దామరగిద్ద వస్తున్న ఎండీ మహబూబ్ అనే వ్యక్తి దగ్గర రూ.1,87,610 నగదు పట్టుకోవడం జరిగిందని ఎస్‌ఐ వసంత తెలిపారు. పట్టుబడ్డ డబ్బులకు ఎలాంటి రశీదు లేనందున గ్రీవియస్ కమిటీని పంపించడం జరిగిందన్నారు. అదే విధంగా కృష్ణ మండలం గుడెబల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని 167వ జాతీయ రహదారి చెక్ పోస్టు వద్ద పోలీసుల తనిఖీల్లో రూ.2,92,500 నగదు పట్టుబడింది. ఎస్‌ఐ ఎండీ నవీద్ కథనం ప్రకారం.. కర్ణాటక నుంచి నారాయణపేటకు వస్తున్న ఎండీ అష్ఫాక్ తన వాహనాంలో ఎలాంటి ఆధారాలు లేకుండా రూ.2,92,500 నగదు పట్టుకొని గ్రీవియస్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ప్రజలు ఎవరు రూ.50 వేల కంటే ఎక్కువ డబ్బులను తీసుకెళ్లరాదని, అలా తీసుకెళ్తే వాటికి సంబంధించిన పత్రాలు కలిగి ఉండాలన్నారు. లేకుంటే నగదును సీజ్ చేసి చేస్తామని ఎస్‌ఐ తెలిపారు. కేటీదొడ్డి మండలం నందిన్నె చెక్‌పోస్టు వద్ద బుధవారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో నగదు పట్టుబడినట్లు ఎస్‌ఐ శ్రీనివాసరావు తెలిపారు. కర్ణాటకలోని వడ్లందొడ్డి గ్రామానికి చెందిన నరేష్ కుమార్ వద్ద రూ.53,500 లభ్యం కాగా, నగదుకు సంబంధించిన ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

SHATTERING RECORDS
అట్లుంటది మనతోని
నేడే చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.00
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరాం 70ఎంఎం - మల్కాజిగిరి 11.15,2.30,6.15,9.30
గోకుల్ 70ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,10.15,10.25,1.10,3.45,4.10,6.20,8.55,11.30
ఐనాక్స్ జీవీకే/జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
సినిమాస్ - బాలానగర్ 10.00,1.00,4.00,7.00,10.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.30,10.30,10.50,1.25,1.40,4.25,7.15,7.30,10.20,10.35
నెక్సస్ సత్య - కవాడిగూడ 10.00,11.00,2.00,5.00,8.00,11.00
సినిమాస్ - చందానగర్ 11.00,2.00,5.00,8.00,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.50,4.50,7.50,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 11.00,2.00,5.00,8.00,11.00
సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,4.50,7.45,10.40
రాఘవేంద్ర - మల్కాజిగిరి 10.30,1.30,4.30,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి ...

రేపే బ్రహ్మాండమైన విడుదల
అన్ని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15
SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00,11.45,12.45,2.00,2.45,3.45,5.00,7.35,8.00,10.35,11.00
జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10,3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50,3.45,4.05,7.00,7.20,10.15,10.35
నెక్సస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25,4.10,7.00,7.35,10.30,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.35,10.50,1.00,4.00,4.40,7.25,10.50
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 9.00,10.00,12.25,1.35,3.50,6.50,7.15,10.20,10.40
సినీటౌన్ - మియాపూర్ 9.55,1.20,4.05,7.45,11.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 9.00,9.20,10.15,12.25,12.45,3.50,4.00,4.10,7.15,7.35,10.40,11.00
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 9.55,1.20,4.05,7.45,11.00
జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 9.00,1.30,4.30,7.40,10.45
ఆర్.కె. - బంజారాహిల్స్ ...
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,11.00,1.10,4.30,5.00,7.50,11.10
మూవీటైమ్ - అమీర్‌పేట 9.00,10.00,11.00,12.15,3.30 ...

రేపే బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.10am
ఏషియన్ సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.15pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.15pm

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్సస్ సత్య - కవాడిగూడ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అత్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్
ఎస్2 సోమ - మల్లాపూర్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ | మూవీమ్యాక్స్ - మౌలాలి

ఎస్2 - వరంగల్ | అలంకార్ 70 - సూర్యాపేట్ | అశ్విని ఎ/సి - తొర్రూర్ | వెంకటేశ్వర - మంచిర్యాల
తిరందాజ్ - కరీంనగర్ | శ్రీనివాస ఎ/సి - జగిత్యాల | భువనేశ్వరి ఎ/సి - విజా | రంగ 70ఎంఎం - వనపర్తి
వేణు - నిజామాబాద్ | తిరుమల ఎ/సి - గజ్వేల్ | శ్రీనివాస 70 - నర్సాపూర్ | పరమేశ్వరి - కొత్తగూడెం
తిరుమల - మహబూబ్‌నగర్ | బృందావన్ 70 - ఆర్మూర్ | భవానీ 70 - కొత్తకోట | వెంకటరమణ - జడ్చర్ల
PVN సినిమా - నల్గొండ | నేషనల్ ఎ/సి - కల్వకుర్తి | స్మ్యాలశోక - గోదావరిఖని

NTR CINEMAS - 90301 61717

రేపే బ్రహ్మాండమైన విడుదల
From the Director of Dorasani



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30 | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05 | సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50 | ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15 | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05 | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50 | శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50 | సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm | సినిమాస్ - చందానగర్ 1.00,8.00
అత్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05 | సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | జీపీఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ | మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ | ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm
నెక్సస్ సత్య - కవాడిగూడ | ప్రైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్ - అత్తాపూర్ 5.10pm | షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm | మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm | జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

GLOBAL CINEMAS LLP

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల
సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్
నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.20pm

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎం.పి మాల్ - కాచిగూడ | సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జిఎస్ఎమ్ - మదీనగూడ | సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి | నెక్సస్ సత్య - కవాడిగూడ | లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్ | అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | మంజీరామాల్ - కూకట్‌పల్లి | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట | పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ | మంత్రామాల్ - అత్తాపూర్ | ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ - ఎర్రమంజిల్ | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ - ముసారాంబాగ్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | సినీ ప్లానెట్ - కొంపల్లి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అత్రియమ్ - గచ్చిబౌలి | ఏషియన్ రాధిక - కాప్రా | షా షహెన్‌షా - చింతల్

ఎస్2 - వరంగల్ | పివిఆర్ - ఆర్మూర్ | ఊర్వశి ఎ/సి - గోదావరిఖని
తిరుమల 70 - కరీంనగర్ | శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్ | శ్రీరామ 70ఎంఎం - జగిత్యాల
నటరాజ్ - నిజామాబాద్ | విక్టరీ సినీప్లెక్స్ - మిర్యాలగూడ | అలంకార్ 70 - సూర్యాపేట్
గీతా - నిజామాబాద్ | లిటిల్ సినీప్లెక్స్ - జహీరాబాద్ | విష్ణుగాయ సినిమాస్ - కోదాడ
వేణు - నిజామాబాద్ | దర్శన్ 70ఎంఎం - కామారెడ్డి | మరియు మీ అభిమాన థియేటర్లలో

SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 3వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 6.15pm | మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
పృథ్వీ 70ఎంఎం - కాటేదాన్ 6.00pm | 11.00,2.00,6.00,9.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 1.20pm | పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.50pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.40pm | మంత్రామాల్ - అత్తాపూర్ 11.05pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 7.45pm | సుధా - శాలిబండ 7.55pm
గలేరియా - పంజాగుట్ట 4.55pm | డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.10pm
పివిఆర్ - ముసారాంబాగ్ 7.55pm | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.20pm
ఎస్2 సోమ - మల్లాపూర్ 4.30pm | సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
నెక్సస్ సత్య - కవాడిగూడ 1.00pm | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.45pm
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.40pm | ... 7.35pm

BHUVANESHWARI PICTURES

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES **జగదాంబ 70 ఎంఎం ఎ/సి- ఘట్‌కేసర్**
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎంఎం - దిల్‌సుఖ్ నగర్ | అంజలి 70 ఎంఎం - సికింద్రాబాద్ | కుమార్ 70 ఎంఎం - కాచిగూడ

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | PVR ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి | INOX జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ | ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం | మిరాజ్ సినిమాస్ - బాలానగర్ | టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి | PVR అత్రియమ్ - గచ్చిబౌలి | INOX ఎం.పి మాల్ - కాచిగూడ | సినీ ప్లానెట్ - కొంపల్లి | మిరాజ్ సినిమాస్ - చందానగర్ | విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ | PVR ఎస్2 సోమ - మల్లాపూర్ | INOX జిఎస్ఎమ్ - మదీనగూడ | ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ | లక్ష్మీనరసింహ - మియాపూర్ | ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | Cinepolis మంజీరామాల్ - కూకట్‌పల్లి | INOX నెక్సస్ సత్య - కవాడిగూడ | ఏషియన్ రాధిక - కాప్రా | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట | Cinepolis పి.పి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి | INOX అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ | ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి | లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ | Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ | ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ | ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి | మూవీటైమ్ - అమీర్‌పేట | మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | Cinepolis సుధా - శాలిబండ | AMB ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | | మూవీటైమ్ ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి | జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - ముసారాంబాగ్ | Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ | మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP మరియు మీ అభిమాన థియేటర్లలో

రూ. 25 లక్షల విలువ చేసే ధాన్యం చోరీ

వెల్దండ, ఏప్రిల్ 3 : నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలో గల ప్రభుత్వ గోదాంలో ఓ వ్యాపారి నిల్వఉంచిన రూ. 25 లక్షల విలువగల 3 వేల ధాన్యం బస్తాలు చోరీకి గురయ్యాయి. కల్వకుర్తి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి జూలూరి రమేష్‌బాబు 2022లో పెద్దాపూర్ గ్రామం వద్ద ఉన్న ప్రభుత్వ గోదాంకు అద్దె చెల్లిస్తూ ధాన్యాన్ని నిల్వ చేశాడు. ఈ క్రమంలో బుధవారం గోదాం షెట్టర్ తెరిచి ఉండటం గమనించిన వ్యాపారి గోదాంను పరిశీలించగా 3 వేల ధాన్యం బస్తాలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. వీటి విలువ సుమారు రూ. 25 లక్షల వరకు ఉంటుందని వ్యాపారి వెల్దండ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ. రవి తెలిపారు.

షుగర్ ఫ్యాక్టరీలో ప్రమాదం

▸▸ కార్మికుడి పరిస్థితి విషమం

కొత్తకోట, ఏప్రిల్ 3 : వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని కృష్ణవేణి షుగర్ ఫ్యాక్టరీలో చోటు చేసుకున్న ప్రమాదంలో బూత్కూర్‌కు చెందిన కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. బుధవారం బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నక్క ఆంజనేయులు కొంతకాలంగా షుగర్ ఫ్యాక్టరీలో కార్మికునిగా పని చేస్తున్నాడు. మంగళవారం మధ్యరాత్రి బైలర్ వద్ద పనిచేస్తున్న ఆంజనేయులు ప్రమాదవశాత్తు అందులో పడిపోయాడు. గమనించిన తోటి కార్మికులు వెంటనే అతన్ని బయటకు తీశారు. చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండవల్లి, ఏప్రిల్ 3 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం, మారమునగాల గ్రామానికి చెందిన వెంకట్రాముడు గత నెల 28న ద్విచక్ర వాహనంపై ఉండవల్లి నుంచి మారమునగాలకు బయలు దేరాడు. అదే సమయంలో ప్రాగటూర్ గ్రామానికి చెందిన భీమేష్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై ఉండవల్లికి వస్తున్నాడు. తక్కశిల గ్రామ సమీపంలో రెండు వాహనాలు ఎదురెదురాగా వస్తూ ఢీకొన్నాయి. ప్రమాదంలో వెంకట్రాముడుకు తీవ్ర గాయాలు కావడంతో, చికిత్స నిమిత్తం కర్నూలు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందాడు. అతడి కుమారుడు శేఖర్ ఫిర్యాదు మేరకు గత నెల 29న ఎస్‌ఐ శ్రీనివాసులు నాయక్ కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య

నవాబ్‌పేట, ఏప్రిల్ 3 : భార్యతో గొడవ పడి తీవ్ర మనస్తాపానికి గురైన భర్త ఇంట్లో ఎవరూలేని సమయంలో చీరతో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం లింగంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ అభిషేక్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గోవిందుగారి యాదయ్య(36) వారం రోజులుగా సంసారం విషయంలో భార్యతో గొడవ పడుతున్నాడు. మంగళవారం అర్ధరాత్రి అందరూ పడుకున్నాక ఇంట్లోకి వెళ్లి చీరతో ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం అందరూ లేచి చూసేసరికి శవం కనిపించడంతో కుటుంబ సభ్యుల్లో రోదనలు మిన్నంటాయి. భార్య సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చికిత్స పొందుతూ మహిళ..

నవాబ్‌పేట, ఏప్రిల్ 3 : రోడ్డు ప్రమాదానికి గురైన ఓ మహిళ చికిత్సపొందుతూ బుధవారం మృతి చెందింది. ఎస్‌ఐ అభిషేక్‌రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్ పేట మండలం పల్లుమర్రి వద్ద ఈనెల 1వ తేదీన రాత్రివేళ ఓ మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఇది గమనించిన కొందరు వ్యక్తులు చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆమె బంధువు శ్రీనివాసులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

6 నుంచి పోలింగ్ సిబ్బందికి శిక్షణ

మహబూబ్‌నగర్ (కలెక్టరేట్), ఏప్రిల్ 3 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బందికి ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గం పోలింగ్ సిబ్బంది 4,807 మందిని ఎంపిక చేయగా, పీవోలు 1,233 మంది, ఏపీవోలు 1,233 మంది, ఓపీవోలు 2,355 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. మహబూబ్ నగర్, నారాయణ పేట నియోజకవర్గాల ఎన్నికల సబ్బందికి ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, జడ్చర్ల నియోజకవర్గం పోలింగ్ సిబ్బందికి జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, దేవరకద్ర, పరిగి నియోజకవర్గాల ఎన్నికల పోలింగ్ సిబ్బందికి మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు, తిరిగి మధ్యాహ్నం 1.30 గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

మార్కెట్‌యార్డు గోదాంలో

ఆరని మంటలు

▸▸ కొనసాగుతున్న సహాయక చర్యలు

పెబ్బేరు, ఏప్రిల్ 3 : వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదం మంటలు బుధవారం సాయంత్రం వరకు కూడా ఆరలేదు. ఫైర్ సిబ్బంది, రెవెన్యూ, మునిసిపాలిటీ అధికారులు సహాయక చర్యలను కొనసాగించారు. గోదాం లోపల ఉన్న గన్నీ బ్యాగులను ఎక్స్‌కవేటర్ల సహాయంతో బయటికి తీయించి వాటిని ఫైర్ నీటితో ఆర్పుతున్నారు. అయినా మంటలు అదుపులోకి రావడం లేదు. సోమవారం సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రారంభమైన మంటలు బుధవారం సాయంత్రమైనా ఆరలేదు. అగ్నిమాపక సిబ్బంది మూడురోజుల నుంచి శ్రమిస్తున్నారు. గోదాం పరిసరాలు కాలి బూడిదైన గన్నీ బ్యాగులతో ఆ ప్రాంతమంతా నల్లగా మారిపోయింది. మంటలు ఆర్పడానికి గోదాం గోడలను బద్దలు కొట్టి అదుపు చేయడానికి సాధ్యమైందని అధికారులు తెలిపారు. ఈమధ్య కాలంలో ఈ ప్రాంతంలో ఇంత పెద్ద ప్రమాదం ఇదేనని వారన్నారు. మంగళవారం గోదాం పరిసర ప్రాంతాల్లో ఫింగర్ ప్రింట్ నమూనాలను పోలీసులు సేకరించారు. మంగళవారం రాత్రి ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఘటనా స్థలాన్ని పరిశీలించి అన్ని కోణాల్లో విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు. మరోపక్క ఘటనకు గల కారణాలను జిల్లా స్థాయి అధికారులు విచారణ చేపడుతున్నారు. మార్కెట్‌యార్డు సిబ్బందిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించుకొని వారితో వివరాలను రాబట్టారు.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది



ప్రమాదంలో కాలిబూడిదైన గన్నీ బ్యాగులు

పది మూల్యాంకనం ప్రారంభం

▸▸ విధులకు హాజరుకాని ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు



పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనాన్ని పరిశీలిస్తున్న డీఈవో రవీందర్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 3 : పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం జిల్లా కేంద్రంలోని మహబూబ్‌నగర్ గ్రామర్ స్కూల్‌లో బుధవారం మధ్యాహ్నం నుంచి ప్రారంభమైంది. ఉదయం నుంచి స్పాట్ ఉత్తర్వులు పొందిన ఉపాధ్యాయులు తొమ్మిది గంటల నుంచి తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. దీంతో పెద్దఎత్తున ఉపాధ్యాయులు హాజరుకావడంతో క్యాంపు ప్రాంతమంతా సందడి నెలకొంది. మహబూబ్‌నగర్, నారాయణపేట, జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన 1210 మంది ఉపాధ్యాయులను మూల్యాంకనం విధులకు హాజరుకావాలని ఉత్తర్వులు అందజేశారు. ఉత్తర్వులు అందుకున్న సుమారు రెండు వందలకుపైగా ఉపాధ్యాయులు మధ్యాహ్నం వరకు విధులకు హాజరు కాకపోవడంతో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. దీంతో వెంటనే అప్రమత్తమైన డీఈవో రవీందర్ ఉత్తర్వులు అందుకున్న ఉపాధ్యాయులందరు హాజరు కావాలని సంబంధిత మండలాల ఎంఈవోలకు, ప్రధానోపాధ్యాయులకు సమాచారం అందించారు. విధులకు హాజరు కాకుంటే చర్యలు తప్పవని హెచ్చరించడంతో సుమారు 80 మంది ఉపాధ్యాయులు సాయంత్రం వరకు విధుల్లో చేరారు. మిగతా 120 మంది ఉపాధ్యాయులు విధుల్లో చేరలేదు .

ప్రతీ రోజు 40 జవాబుపత్రాల మూల్యాంకనం

బుధవారం నుంచి ప్రారంభమైన పదో తరగతి మూల్యాంకనం ఈ నెల 11 వరకు కొనసాగనుంది. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జవాబు పత్రాల మూల్యాంకనం జరగుతుంది. ఇందుకు గాను డీఈవో క్యాంపు అధికారిగా వ్యవహరిస్తున్నారు. పరీక్షల విభాగం అధికారి కమలాకర్‌రావు, డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మీరాజుల్లా ఖాన్, డీఈవో కార్యాలయం ఏడీలు, క్యాంపు నిర్వాహక అధికారులుగా వ్యవహరిస్తున్నారు. సబ్జెక్టు వారీగా ఏడుగురు సీనియర్ గెజిటెడ్ ప్రధానోపాధాయులు ఆయా విభాగాల అధికారులుగా వ్యవహరిస్తున్నారు. అసిస్టెంట్ ఎగ్జామినర్స్ 800, చీఫ్ ఎగ్జామినర్స్‌గా 130, స్పెషల్ అసిస్టెంట్లుగా 230 మంది వ్యవహరిస్తున్నారు. ప్రతీ రోజు ఒక్క అసిస్టెంట్ ఎగ్జామినర్‌కు 40 పేపర్లు మూల్యాంకనం చేసేందుకు ఇస్తారు.

చర్యలు తప్పవు : డీఈవో

మూల్యాంకనం ఉత్తర్వులు అందుకున్న ఉపాధ్యాయులు విధులకు గురువారం ఉదయం 9 గంటల లోపు హాజరు కాకుంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇంగ్లిష్, సాంఘిక శాస్త్రం, హిందీ, గణితంసబ్జెక్టుకు ఉపాధ్యాయుల, స్పెషల్ అసిస్టెంట్స్ కొరత ఉందన్నారు. వీరు తప్పని సరిగా విధులుకు హాజరుకావాలని హెచ్చరించారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం



వీడియో కాల్‌లో పురుగుల మందు తాగుతున్న కప్పెర కృష్ణ

ఊర్కొండ, ఏప్రిల్ 3: కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఊర్కొండపేట గ్రామానికి చెందిన యువకుడు కప్పెర మల్లేష్ (23) గత సంవత్సరం ప్రేమ వివాహం చేసుకున్నాడు. రెండు నెలల నుంచి భార్య, భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయని, కుటుంబ పెద్దలు ఇద్దరికి సర్ది చెప్పారని అన్నారు. బుధవారం భార్య ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లడంతో మనస్తాపం చెందిన కప్పెర మల్లేష్ పురుగుల మందు తాగుతూ కుటుంబ సభ్యులకు వీడియో కాల్ చేయగా ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు మల్లేష్, ఆనంద్, కృష్ణలు లోకేషన్ ఆధారంగా స్పృహ తప్పి పడిపోయిన యువకుడిని గుర్తించి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడికి ఎలాంటి ప్రాణపాయంలేదని వైద్యులు తెలిపారని అన్నారు. సకాలంలో పోలీసులు స్పందించి ప్రాణాపాయస్థితి నుంచి కాపాడటంతో కుటుంబ సభ్యులు, స్థానికులు కానిస్టేబుల్స్ మల్లేష్, ఆనంద్, కృష్ణలను అభినందించారు.

7 నుంచి వాలీబాల్ టోర్నమెంట్

కొల్లాపూర్, ఏప్రిల్ 3 : కొల్లాపూర్ ఈనెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు కొల్లాపూర్ మండల పరిధిలోని మొలచింతలపల్లి గ్రామంలో దివంగత రమేష్‌యాదవ్ స్మారకార్థం ఉమ్మడి జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు కరాటే మాస్టర్ శరబంద బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించే వాలీబాల్ టోర్నీలో ఆసక్తి గల క్రీడాకారులు తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొనాలని, గెలుపొందిన వారికి బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు. క్రీడలు మానసికొల్లాసంతో పాటు క్రీడాకారుల నైపుణ్యతను ప్రపంచానికి చాటి చెబుతాయని కరాటే మాస్టర్ పేర్కొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

కల్వకుర్తి, ఏప్రిల్ 3 : అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను గుర్తించి సీజ్ చేసినట్లు కల్వకుర్తి ఎస్‌ఐ మాధవరెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఎస్‌ఐ కథనం ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని గుండూరు సమీపంలోని దుందుభి నది నుంచి అదే గ్రామానికి చెందిన బీరప్ప తన ట్రాక్టర్‌తో ఇసుకను తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

● ఉప్పునుంతల: అచ్చంపేట పట్టణానికి చెందిన షఫీకి చెందిన ట్రాక్టరు ద్వారా బుధవారం మొల్గర సమీపంలోని దుందుభి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్నారు. కానిస్టేబుల్ రమేష్ పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ట్రాక్టర్ ఓనర్‌తో పాటు, డ్రైవర్ ఆంజనేయులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.

టబ్‌లో పడి చిన్నారి మృతి



మమ్మి (ఫైల్)

నవాబ్‌పేట, ఏప్రిల్ 3 : తల్లి కడిగిన వంట పాత్రలను ఇంట్లో పెట్టేందుకు వెళ్లగా అక్కడ ఆడుకుంటున్న చిన్నారి నీటి టబ్‌లో పడి మృతి చెందింది. ఈ సంఘటన మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం తిమ్మాయపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అరుణ,కురుమూర్తి దంపతులకు ఇద్దరు పిల్లలు. మొదటి బాబు సాయి, రెండవ పాప మమ్మి (13) నెలలు ఉన్నారు. బుధవారం రాత్రి ఏడు గంటల సమయంలో తల్లి అరుణ ఇంటివద్ద వంట పాత్రలు కడిగి వాటిని తీసుకొని ఇంట్లోకి వెళ్లగా అక్కడే ఆడుకుంటున్న మమ్మి పక్కన ఉన్న నీటి టబ్‌లో చేతులు పెట్టి ఆడుతూ అందులో పడిపోయింది. అక్కడ ఎవరూ లేకపోవడంతో ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందింది. ఇది గమనించిన తల్లి అరుణ వచ్చి చూసి అందులోంచి తీసి చూడగా మృతి చెందినట్లు గుర్తించారు.



సుమతమ్మకు పట్టాదారు పాసుబుక్కును అందజేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

సీఎంకు వీర జవాన్ కుటుంబం కృతజ్ఞతలు

వంగూరు ఏప్రిల్ 3: సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామమైన నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లికి చెందిన వీర జవాన్ మల్లెపాకుల యాదవయ్య భార్య సుమతమ్మ పిల్లలతో కలిసి బుధవారం హైదరాబాద్‌లోని నివాసంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. 2013 జూన్‌లో యాదయ్య పాకిస్తాన్ తీవ్రవాదుల చేతిలో వీరమరణం పొందాడు. ఆయన కుటుంబం గురించి గత ప్రభుత్వాలు పట్టించుకోలేదు. విషయం సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో గుర్తించిన ప్రభుత్వం యాదయ్య భార్య సుమతమ్మకు జూనియర్ అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగంతో పాటు ఐదు ఎకరాల భూమిని కేటాయించింది. ఈ సందర్భంగా వీర జవాన్ యాదయ్య కుటుంబ సభ్యులు సీఎంని కలిసి శాలువాతో సన్మానించారు.

బస్సును ఢీకొట్టిన లారీ



లారీ ఢీకొనడంతో ధ్వంసమైన బస్సు అద్దాలు

గండీడ్, ఏప్రిల్ 3 : లారీని డ్రైవర్ అజాగ్రత్తగా నడుపుతూ బస్సును ఢీకొట్టిన ఘటనలో ఒక బాలుడికి గాయాలయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని అంచన్‌పల్లి గ్రామ సమీపంలో జరిగిన సంఘటన వివరాల ఉన్నాయి. తాండూర్ డిపోకు చెందిన ఆర్‌టీసీ బస్సు మహబూబ్‌నగర్‌కు వెళ్తున్నది. అంచన్‌పల్లి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ బస్సు చివరి భాగంలో ఢీకొట్టింది. దీంతో బస్సు అద్దాలు పగిలి అందులో ఉన్న హస్నాబాద్ గ్రామానికి చెందిన బాలుడికి చేయికి గాయమైంది. సమాచారం తెలుసుకున్న బ్లూకోడ్ పోలీసులు కుర్మయ్య, నాగేష్‌లు బాలుడిని 108 వాహనానికి సమాచారం ఇచ్చి చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు.



దేవరకద్ర మార్కెట్‌కు వచ్చిన ఉల్లిగడ్డలు

తగ్గు ముఖం పట్టిన ఉల్లి ధరలు

▸▸ క్వింటాలుకు గరిష్ఠం రూ.1500.. కనిష్ఠం రూ.1000

దేవరకద్ర, ఏప్రిల్ 3 : దేవరకద్ర మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు పండించిన ఉల్లి పంటను విక్రయించేందుకు బుధవారం వ్యవసాయ మార్కెట్ యార్డుకు తీసుకొచ్చారు. మార్కెట్‌లో జరిగిన లావాదేవీల్లో ఉల్లి ధర రోజు రోజుకు తగ్గుముఖం పడుతున్నది. వ్యాపారస్తులు నిర్వహించిన వేలంలో గరిష్ఠంగా రూ.1500, కనిష్ఠంగా రూ.1000 ధర పలికినట్లు మార్కెట్ సెక్రటరీ జయశ్రీ తెలిపారు. ఉల్లిని వ్యాపారులు, కొనుగోలుదారులు కొనుగోలు చేశారు. వ్యాపారులు, చిరు వ్యాపారులు ఎక్కువగా ఎర్ర ఉల్లిని కొనుగోలు చేశారు. మార్కెట్‌కు 658 క్వింటాళ్ల ఉల్లి అమ్మకానికి వచ్చినట్లు తెలిపారు.

పొట్టు కంపెనీలో అగ్నిప్రమాదం



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

తిమ్మాజిపేట, ఏప్రిల్ 3 : తిమ్మాజిపేట మండల పరిధిలోని గుమ్మకొండ శివారులో ఏర్పాటు చేసిన పొట్టు కంపెనీలో బుధవారం అగ్ని ప్రమాదం జరిగింది. సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలను కొంత మేరకు అదుపు చేశారు. మంటలు పూర్తిగా అదుపు కావడం కోసం రెండు రోజులు పడుతుందని అధికారులు తెలిపారు. అగ్ని ప్రమాదం కారణంగా రూ.లక్షలు నష్టం జరిగిందని స్థానికులు అంచనాలు వేస్తున్నారు. స్థానిక ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి యజమాని ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదన్నారు.

వేసవిలో టైగర్ రిజర్వ్ ఫారెస్టుకు

రక్షణ చర్యలు

▸▸ నల్లమలలో ఫైర్‌లైన్ ఏర్పాటు ▸▸ ఫైర్ కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ





అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో జరిగిన అగ్ని ప్రమాదాలను నియంత్రిస్తున్న ఫైర్ స్వీప్ సిబ్బంది (ఫైల్)

కొల్లాపూర్, ఏప్రిల్ 3: భారతదేశంలోని తెలంగాణ రాష్ట్రంలో తూర్పు కనుమల్లో భాగమైన నల్లమల కొండల్లో 2760 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉన్న అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో వేసవిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో రక్షణ చర్యలు చేపట్టారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో పెద్దపులులతో పాటు వివిధ రకాల జంతువులు, వన్యప్రాణులు సంచరిస్తుంటాయి. వీటితో పాటు విలువైన అటవీ సంపదకు నిలయంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టు ఎంతో పేరు గాంచింది. వేసవిలో దట్టమైన నల్లమలలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అగ్ని ప్రమాదాలు సంభవించకుండా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రతీ ఐదు మీటర్ల చొప్పున నల్లమల మొత్తం ఫైర్‌లైన్ ఏర్పాటు చేసి అగ్ని ప్ర మాదాల నివారణకు చర్యలు చేపట్టారు. అగ్ని ప్ర మాదాలు సంభవించకుండా అగ్ని మాపక నియంత్రణ చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఫైర్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా ఫైర్ టీమ్‌లను నియమించి నల్లమల రక్షణ చర్యలు చేపట్టారు. వేసవిలో ఫైర్ టీమ్‌లు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్సుగా పని చేస్తారు. ఒక్కొక్క టీమ్‌లో ఐదుగురి చొప్పున ఫైర్‌టీమ్‌లు ఉంటాయి. వీరికి అటవీ ప్రాంతాల్లో జరిగే అగ్ని ప్రమాదాలని యంత్రణ పని అప్పజెప్తారు. నల్లమలలో మంటలను చల్లార్చేందుకు ఫైర్ టీమ్‌కు బ్లోవర్ స్వీపింగ్ పరికరా లు అందజేస్తారు. వీటి ద్వారా ఫైర్ టీమ్‌లు అగ్ని ప్రమాదాలను నియంత్రిస్తారు. వేసవిలో తరచుగా అగ్ని ప్రమాదాలకు గురయ్యే ప్రాంతాలను ముందస్తు గా గుర్తించి ఆయా ప్రాంతాల్లో నివసించే వారికి అగ్ని ప్రమాదాలు సంభించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి అవగాహన కల్పిస్తారు. నల్లమలలో తరచుగా అగ్నిప్రమాదాలు సంభవించే ప్రాంతాల్లో బేస్ క్యాంపులు ఏర్పాటు చేసి ఫైర్ టీమ్‌లు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తారు. నల్లమలలో 5, 10మీటర్ల వెడల్పుతో ఫైర్‌లైన్లు ఏర్పాటు చేస్తూ అగ్ని ప్రమాదా లు సంభవించి మంటలు ఆ ప్రాంతమంతా వ్యాపిం చకుండా అటవీ శాఖ అధికారులు నల్లమలలో చర్యలు చేపట్టారు. సర్వే ఆఫ్ ఇండియా సాటిలైట్ ద్వారా ఫారెస్టు సిబ్బందికి నల్లమలలో జరిగే అగ్ని ప్రమా దాల స్థలాలను గుర్తించేలా పాయింట్ టు స్వీప్ టు ఫారెస్టు సిబ్బంది మొబైల్స్‌కి లింక్ వస్తాయి. జీపీఎస్ ద్వారా ఫారెస్టు అధికారులు అగ్ని ప్రమాదాలు సంభవించే స్థలాలను గుర్తించి మంటలను ఆర్పేందుకు చర్యలు చేపడుతారు. వేసవికాలంలో నల్లమలలో ఎలాంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ఫారెస్టు అధికారులు ఫైర్ టీమ్‌తో నిఘా చర్యలు చేపట్టారు.

ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

రేవల్లి, ఏప్రిల్ 3 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని అదనపు కలెక్టర్ నగేష్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల రికార్డులను పరిశీలించి, రోగులకు అందించాల్సిన మందులు ఉన్నాయా, లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పైకప్పు పెచ్చులు ఊడిపోవడం గమనించిన కలెక్టర్ దానికి సంబంధించిన పనుల గురించి డాక్టర్ ప్రణీత్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రాబోయే ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల గురించి తహసీల్దార్ లక్ష్మీదేవిని అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించి, గ్రామాల్లో తాగునీటి వసతి గురించి అధికారులనడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం కొంకలపల్లిలో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు.

ఇటుక బట్టీ కేంద్రాల్లోని పిల్లలకు పోషకాహారం అందించాలి

» అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్ 3 : జిల్లాలోని ఇటుకబట్టీ కేంద్రాల్లో పనిచేసే పిల్లలకు, వారి తల్లులకు పోషకాహారం అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా సంక్షేమ, విద్య, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇటుక బట్టి కేంద్రాల్లో ఉండే పిల్లలు చదువుకు దూరం కాకుండా ప్రత్యేకంగా టీచర్‌ను పెట్టి వారికి చదువు చెప్పించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పిల్లలకు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హెల్త్ చెకప్ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీబాయి, వైద్య ఆరోగ్య శాఖ(ఏవో) శ్రీనివాసులు, సీడీపీవోలు, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎండ తీవ్రత అధికంగా ఉండటంతోనే అంబలి కేంద్రం

» ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్

వనపర్తి రూరల్, ఏప్రిల్ 3 : ఎండ తీవ్రత అధికంగా ఉండటంతోనే ప్రయాణికులకు వేసవి తీవ్రతను కాస్త తగ్గించడానికి అంబలి, చలివేంద్రాలు ఎంతో అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం వనపర్తి పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద మెయిన్ బస్‌స్టాప్‌లలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంబలి, చలివేంద్రం ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రారంభించి, ప్రయాణికులకు గ్లాసుల్లో అంబలి, మంచినీళ్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ రఘునందన్, ధామ్‌సింగ్, రామకృష్ణమూర్తి, యాదగిరిగౌడ్, లెక్చరర్స్ సురేందర్‌రెడ్డి, మల్లికార్జున్, రాఘవేంద్ర తదితరులు హాజరయ్యారు.

దాతలు ముందుకు రావాలి

కొత్తకోట : పెరిగిన ఎండల తీవ్రత నుంచి వృద్ధులు, పేదలకు, బాటసారులకు ఉపశమనం కలిగించడానికి అంబలి కేంద్రాల ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం కానాయపల్లి గ్రామానికి చెందిన బాజ గిరన్న ఆ గ్రామ శివారు వనపర్తి రోడ్డులో అంబలి కేంద్రం ఏర్పాటుచేయగా రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాదయ్యసాగర్, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి సాయులు, ధనుష్, పెద్ద కుర్మయ్య, భరత్‌కుమార్‌రెడ్డి, బొజ్జన్న, బాబు, జంగిడి రాజు, వెంకటయ్య విష్ణు తదితరులున్నారు.

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ

వనపర్తి అర్బన్/రేవల్లి, ఏప్రిల్ 3 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందించే ఈ సంక్షేమ పథకాల గురించి బూత్ అధ్యక్షులు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన కల్పించాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీశైలం, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము తదితరులున్నారు. అదే విధంగా, రేవల్లిలో పార్టీ మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన ఎన్నికల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పార్టీకి చెందిన ఎంపీ అభ్యర్థికి మండలం నుంచి భారీ మెజార్టీ అందించాలని సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు అజయ్‌గౌడ్, నాయకులు జమ్ములు, ప్రతాప్‌రెడ్డి, వెంకటేష్, రాము, పరుశరాములు, మల్లేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం'

పాన్‌గల్, ఏప్రిల్ 3 : కాంగ్రెస్ పార్టీతోనే బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ దళిత సంఘం మండల నాయకులు ఆదిస్వామి మాదిగ, ఆది శ్రీనుమాదిగలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు వ్యవసాయ భూములు ఇచ్చి ఆదుకుందని గుర్తు చేశారు. ఇటీవల కొంతమంది నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం కలిసిమెలిసి ఉంటున్న మాదిగ, మాలలను విడగొట్టడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ పదేళ్లలో మాదిగలకు ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగా బలపరిచిన డాక్టర్ మల్లు రవిని ప్రతీ మాదిగ బిడ్డ ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.

శివాజీ, దొడ్డి కొమురయ్య చిత్రపటాలకు నివాళి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 3 : ఛత్రపతి వీర శివాజీ, దొడ్డి కొమురయ్య చిత్రపటాలకు టీజేఏసీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో టీజేఏసీ నాయకులు ఛత్రపతి శివాజీ 344వ వర్ధంతిని, దొడ్డి కొమురయ్య 97వ జయంతిని జరుపుకున్నారు. వారి చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళి అర్పించారు. ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్, టీజేఏసీ నాయకులు గిరిరాజాచారి, నాయికంటి నరసింహశర్మ, మండ్ల దేవన్ననాయుడు, తగవుల వెంకటస్వామి, బాలేమియా, బండలయ్య, చంద్రశేఖర్‌నాయక్, పరమేశ్వరాచారి, సత్యంచారి, నాగరాజుచారి, మాధవాచారి తదితరులున్నారు.

● ఖిల్లాఘణపురం : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు కమ్మరి గోపి ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు దాసర్ల భూమయ్య మాట్లాడుతూ భారతదేశాన్ని ఏకతాటిపై నిలిపిన మహనీయుడు ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణయ్యగౌడ్, యువకులు శివశంకర్, శివకుమార్, సత్యంగౌడ్, కృష్ణరాజు ఉన్నారు.

'మునిసిపాలిటీలో అవినీతిపై విచారణ జరపాలని ఆందోళన'

అమరచింత, ఏప్రిల్ 3 : మునిసిపల్‌లో జరిగిన అవినీతిపై విచారణ జరిపించి చట్టరీత్యా చర్య తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం అమరచింత తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన చేపట్టి, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునిసిపాలిటీకి 13,14,15 ఫైనాన్స్ నుంచి, టీయూఐఎఫ్‌డీసీ, ఎస్ఎఫ్‌సీ తదితర పథకాల కింద రూ.18 కోట్లు మంజూరయ్యాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా అడ్డగోలుగా నిధులు ఖర్చు చేసి అవినీతికి పాల్పడ్డారని వారు విమర్శించారు. దీనిపై విచారణ జరిపి బాధ్యులైన ప్రజాప్రతినిధులు, అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు అబ్రహం, భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్, బీడీ కార్మిక సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్, రవీందర్, నాయకులు మల్లేష్, లక్ష్మీనారాయణ, నిస్సార్, ఇబ్రాయేల్, సౌలు తదితరులున్నారు.

'మాదిగలను అవమానించిన కాంగ్రెస్ పార్టీ'

వనపర్తి టౌన్, ఏప్రిల్ 3 : పార్లమెంట్ సీట్లలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను తీవ్రంగా అవమానించిందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు మాదిగ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ తీరును వ్యతిరేకిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించిన మూడు సీట్లలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్కటి కూడా ఇవ్వకుండా రేవంత్‌రెడ్డి మాదిగ సమాజానికి ద్రోహం చేశాడని అన్నారు. మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించని కాంగ్రెస్ పార్టీపై, రేవంత్‌రెడ్డి వైఖరికి నిరసనగా పదిరోజుల పాటు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమన్వయకర్త గంధం గట్టయ్య, మహాజన సోషలిస్టు పార్టీ నాయకుడు గంధం లక్ష్మయ్య, పరశురాముడు, గౌరిపాగ లక్ష్మయ్య, పవన్‌కళ్యాణ్, బండారి విష్ణు ఉన్నారు.

నాణ్యమైన విద్యనందించాలి

» ఎమ్మెల్యే మేఘారెడ్డి



వెంకటాంపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 3 : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యవంతమైన విద్యాబోధన అందించాలని ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. మండలంలోని వెంకటంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను బుధవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలు మెరుగుపడాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని కమ్మరిగేరి శివాలయంలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహా పడిపూజలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అయ్యప్ప భక్తులు ఎమ్మెల్యే మేఘారెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, క్యామ రాజు, రామాంజనేయులు, ప్రకాష్, లచ్చిరెడ్డి, యాదగిరి, శ్రీనివాసులు, చెన్నయ్య, గురుస్వామి, బాల్‌లింగం గురుస్వామి, విక్రమ్ గురుస్వామి, రామకృష్ణగౌడ్ గురుస్వామి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం

పెద్దమందడి : క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు, శరీర దేహ దారుఢ్యంతో పాటు స్నేహభావానికి ప్రతీకలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం దొడగుంటపల్లి గ్రామంలో కుప్పిరెడ్డి చంద్రారెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఓపెన్ టూ ఆల్ క్రికెట్ పోటీలను బుధవారం ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత విద్యతో పాటు, క్రీడలపై కూడా దృష్టి సారించాలని అన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి ఎంపీపీ రఘుప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు సాయిభార్గవి, రాజశేఖర్‌శెట్టి, దామోదర్, క్రికెట్ నిర్వాహకులు అశోక్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచులు కుప్పిరెడ్డి వరలక్ష్మి, రాధాకృష్ణ, సిద్దయ్య, నాయకులు సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గట్టుయాదవ్, తిరుపతిరెడ్డి, నరసింహరెడ్డి, యువకులు భాస్కర్‌రెడ్డి, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి కూతురికి ఆర్థిక సహాయం

తండ్రి లేని పేదింటి పెళ్లికూతురికి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆర్థిక సహాయం అందించారు. పెద్దమందడి గ్రామానికి చెందిన పర్తిపురం రామస్వామి గతంలో మృతి చెందాడు. తల్లి కూడా లేకపోవడంతో కూతురిని తాత, నాన్నమ్మలు పెంచి పోషించి, పెళ్లి చేస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పెళ్లి కూతురికి రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని పెద్దమందడి టీఎంఆర్ నాయకుల ద్వారా అందజేశారు. అదే విధంగా, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్వినిరాధ రూ.ఐదు వేల ఆర్థిక సహాయంతో పాటు, కొత్త దుస్తులు అందించారు.

ర్యాండమైజేషన్ విజయవంతం

» జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్



దనసింగ్ తండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్ 3 : పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ఈవీఎంలు, వీవీ ప్యాట్ల మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) నగేష్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. జిల్లాలోని 296 పోలింగ్ స్టేషన్లు, 11 ఆగ్జిలరీ పోలింగ్ కేంద్రాలకు అవసరమైన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను ఎంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మానవ ప్రమేయం లేకుండా పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహించేందుకు కంప్యూటర్ ద్వారా ర్యాండమైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు కంట్రోల్ యూనిట్లు 125 శాతం, బ్యాలెట్ యూనిట్లు 125 శాతం, వీవీ ప్యాట్‌లు మాత్రం 140 శాతం తీసుకోవడం జరిగిందని తెలిపారు. దీని ప్రకారం ప్రస్తుతం ఈవీఎం గోదాంలో నుండి 383 బ్యాలెట్ యూనిట్లు, 383 కంట్రోల్ యూనిట్లు, 429 వీవీప్యాట్‌లను ఎంచుకున్నట్లు వివరించారు. మొదటి ర్యాండమైజేషన్ తరువాత ఎంచుకున్న ఈవీఎంల జాబితా రాజకీయ పార్టీలకు అందజేశామన్నారు. మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి కావడంతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ జిల్లాలో ప్రారంభమైనట్లు కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. కార్యక్రమంలో ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ రమేష్‌రెడ్డి, కిషన్‌నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు బీఆర్ఎస్ నుంచి సయ్యద్ జమీల్, కాంగ్రెస్ నుంచి వేణాచారి, టీడీపీ నుంచి కె.శంకర్, సీపీఎం నుంచి పరమేశ్వరచారి, బీజేపీ నుంచి ప్రవీణ్, ఎంఐఎం నుంచి రహీమ్, సీపీఐ(ఎంఎల్) నుంచి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం పెట్టే రైతు దేశానికి వెన్నెముక

గోపాల్‌పేట : అన్నం పెట్టే రైతే దేశానికి వెన్నెముక అని, అలాంటి రైతు వరి కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఉదయం మండల పరిధిలోని దనసింగ్ తండాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన అదనపు కలెక్టర్ నగేష్, ప్రత్యేకాధికారి లక్ష్మీబాయితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మండల అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులు నష్టపోకుండా కనీస మద్దతు ధర కల్పించి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రానికి ఎంత ధాన్యం రావచ్చని ఇన్‌చార్జిని ఆరా తీయగా 20వేల ధాన్యం బస్తాలు రావచ్చని అంచనాగా తెలిపారు. అనంతరం తండాలో తాగునీటి సరఫరాపై పంచాయతీ సెక్రటరీని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముందుగానే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ తర్వాత అక్కడ ఉండే స్థానిక రైతులతో సాగు చేసిన పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీవో హుస్సేనప్ప, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, వ్యవసాయ అధికారులు, పీఏసీ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అమరచింత మునిసిపాలిటీలో అవిశ్వాసం

» కీలకంగా మారనున్న సీపీఎం కౌన్సిలర్లు

» ప్రత్యేక అధికారిగా రానున్న ఆర్డీవో

అమరచింత, ఏప్రిల్ 3 : నేడు జరిగే అమరచింత అవిశ్వాస పరీక్షపై పట్టణంలో వాడి వేడి చర్చ కొనసాగుతోంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే అవిశ్వాస పరీక్షలో మొదటగా చైర్మన్‌పై ప్రత్యేక అధికారి ఆర్డీవో అవిశ్వాసం ప్రవేశపెడతారు. హాజరైన కోరం కౌన్సిలర్లతో ఒక్కొక్కరిగా అభిప్రాయం తీసుకొని అవిశ్వాసం నెగ్గిందా?, వీగిందా? అని మునిసిపల్ యాక్ట్ ప్రకారం అప్పటికప్పుడే ప్రకటిస్తారు. అనంతరం వైస్ చైర్మన్‌పై అవిశ్వాస పరీక్ష ప్రవేశపెడతారు. అమరచింత మునిసిపాలిటీలో పది మంది కౌన్సిల్ సభ్యులు ఉన్నారు. అవిశ్వాస ప్రత్యేక సమావేశానికి ఏడు మంది కౌన్సిలర్లు హాజరైతేనే గాని ప్రత్యేక అధికారి కోరంగా పరిగణించి సమావేశాన్ని కొనసాగిస్తారు.

అవిశ్వాస తీర్మాన పరీక్షపై విస్తృత చర్చ

నేడు జరిగే మునిసిపల్ అవిశ్వాస తీర్మాన పరీక్షపై అమరచింత పట్టణంతో పాటు మండలంలో విస్తృత చర్చ కొనసాగుతోంది. మునిసిపాలిటీలో పది మంది కౌన్సిలర్లకు గాను రెండు వర్గాలుగా విడిపోయారు. గతనెల అవిశ్వాస పరీక్ష పెట్టాలని ఆరు మంది కౌన్సిలర్లు కలెక్టర్‌కు నోటీసులు ఇవ్వగా ప్రస్తుతం సీపీఎం సభ్యులకు ఆ పార్టీ అధిష్ఠానం విప్ జారీ చేసింది. దీంతో అవిశ్వాసం నెగ్గాలని కోరుకునే వారు ఐదు మందికి పడిపోయారు. ప్రస్తుతం అవిశ్వాస పరీక్షలో సీపీఎం ఇద్దరు సభ్యులు కీలకం కానున్నారు.

నోటీసులు జారీ

» కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులకు అందిన నోటీసులు

» ఈనెల ఆరో తేదీన ఉదయం 11 గంటలకు ప్రత్యేక సమావేశం

» కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు ఏర్పాట్లు చేయాలని ఆదేశం

వనపర్తి టౌన్, ఏప్రిల్ 3 : వనపర్తి మునిసిపాలిటీలో రాజుకున్న కుంపటికి ఈనెల ఆరో తేదీన తెర పడనుంది. రెండునెలల క్రితం చైర్మన్, వైస్ చైర్మన్ తీరును వ్యతిరేకిస్తు బీఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మద్దతుతో అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్‌కు లెటర్ ఇచ్చిన సంగతి తెలి సిందే. నాటి నుంచి అనేక నాటకీయ పరిణా మాలు చోటు చేసుకుంటున్న తరుణంలో గతనెల 19న చైర్మన్ గట్టుయాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్‌లు తమ పదవులకు వ్యక్తిగత కారణాలు చూపి రాజీనామాలు చేశారు. వారి రాజీనామాలను కలెక్టర్ మూడురోజుల తరువాత ఆమోదం తెలిపారు. నాటినుంచి నేటివరకు కొత్త చైర్మన్, వైస్ చైర్మన్ ఎవరన్న దానిపైనే పుర ప్రజల చర్చ కొనసాగుతోంది.

వేడెక్కిన రాజకీయం

ఎట్టకేలకు కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్డీవో బుధవారం 33 మంది కౌన్సిలర్లకు, ఎక్స్ అఫీషి యో సభ్యులతో పాటు మునిసిపల్ అధికారులకు నోటీసులు అందజేశారు. ఈనెల ఆరో తేదీన ఉదయం 11 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో కొత్త చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకునేలా అన్ని ఏర్పాటు చేయాలని అధికారులను నోటీసు ద్వారా ఆదేశించారు. 33 మంది కౌన్సిలర్లతో పాటు, ఎక్స్ అఫీషియో సభ్యుడిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి తన ఓటును ఉపయోగించుకునే అవకాశం ఉంది. మొదటగా 25 మంది కౌన్సిలర్ల సంఖ్య బలం ఉన్న బీఆర్ఎస్‌కు తాజాగా ఎనిమిది మంది పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో నేడు వారి బలం 15కు పడిపోయింది. ప్రస్తుతం కాంగ్రెస్‌కు 17 మంది కౌన్సిలర్లు ఉండగా వారిలో ఇద్దరు కౌన్సిలర్లు తటస్థంగా ఉన్నారు. బీఆర్ ఎస్‌కు 15 మంది, టీడీపీ కౌన్సిలర్ ఒక్కరు కూడా కాంగ్రెస్‌తోనే జతకట్టి ఉంటున్నారు. దీంతో కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు ఎమ్మెల్యేతో కలిసి 19కి చేరింది. బీఆర్ఎస్ పార్టీలోని కొంతమంది కౌన్సిలర్లు నేటికీ కాంగ్రెస్ వైపు చూస్తున్నప్పటికీ పూర్తి మెజారిటీ సాధించాలంటే 33 మందిలో 2/3 నిష్పత్తి ప్రకారం 22 మంది కావాలి. ఈ లెక్క ప్రకారం చైర్మన్, వైస్ చైర్మన్ పీఠాన్ని ఎవరు కైవసం చేసుకుంటారనే దానిపైనే రాజకీయ వేడి మొదలైంది.

గ్రామాల్లో పర్యటించి, సమస్యలు తెలుసుకోవాలి

» డీపీవో రమణమూర్తి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో రమణమూర్తి

అమరచింత, ఏప్రిల్ 3 : వేసవిని దృష్టిలో ఉంచుకొని అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలను పర్యటించి అక్కడ ప్రజల మౌలిక వసతులపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డీపీవో రమణమూర్తి అన్నారు. బుధవారం అమరచింత ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఈజీఎస్ అధికారులకు తహసీల్దార్ చాంద్‌పాషా, ఎంపీడీవోలు శ్రీనివాసులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు క్రమం తప్పకుండా గ్రామాల్లో పర్యటించి ప్రజలతో మమేకం కావాలని ఆదేశించారు. ముఖ్యంగా ఎండలు తీవ్రమవుతున్న సమయంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయా గ్రామాల్లో మరమ్మతులో ఉన్న బోర్లను గుర్తించి తక్షణమే తమ దృష్టికి తీసుకువచ్చి మరమ్మతు చేయించాలని సూచించారు. ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అదేవిధంగా, వచ్చే వర్షాకాలంలోపు నర్సరీల్లో ఉన్న మొక్కలను జాగ్రత్తగా కాపాడాలని ఆయన కోరారు. అనంతరం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో డీపీవో మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య అదుపులోనే ఉందని, వచ్చే నెల ఎండలను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూస్తామని అన్నారు. ముఖ్యంగా అమరచింత మండలం నందిమల్ల గ్రామంలో మిషన్ భగీరథ మోటార్లు మరమ్మతులో ఉన్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ఇప్పటికే మోటార్ల మరమ్మతు కోసం కలెక్టర్ రూ.ఐదు లక్షలు మంజూరు చేశారని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీవో నరసింహయ్య, మిషన్ భగీరథ ఏఈ సులక్షణ, డిప్యూటీ తహసీల్దార్ రెడ్యానాయక్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించాలి

» మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారెడ్డి

ఆత్మకూరు, ఏప్రిల్ 3 : ప్రత్యేక అధికారులు గ్రామాల్లో పర్యటించి గ్రామాల అభివృద్ధి కోసం దృష్టి సారించాలని ఆత్మకూరు మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సుజాత ఆధ్వర్యంలో ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రత్యేక అధికారులతో కలిసి బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో గ్రామ సర్పంచుల పదవీకాలం పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రత్యేక అధికారులు కొలువు దీరారు. గ్రామాల్లో సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల పారిశుధ్యం, వీధిలైట్లు, ముఖ్యంగా వేసవికాలం దృష్ట్యా తాగునీటి వసతులు కల్పించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ వేసవికాలంలో తాగునీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రతీరోజు ఉదయం గ్రామాల్లో పర్యటించి, తాగునీటి బోర్లను పరిశీలించి బాగు చేయించాలని సూచించారు. అదేవిధంగా గుర్తించిన సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని ఆయన ఆదేశించారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి నర్సింగరావు, ఏపీవో విజయభాస్కర్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రుక్వేందర్‌రెడ్డి, ఏవో వినయ్‌కుమార్‌తో పాటు ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురి కాకుండా అప్రమత్తంగా ఉండాలి

» డాక్టర్ వంశీకృష్ణ

పాన్‌గల్, ఏప్రిల్ 3 : వేసవిలో ఎండల తీవ్రత వల్ల ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని టీబీ నియంత్రణ జిల్లా అధికారి డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దవాజిపల్లి సమీపంలోని ఇటుక బట్టీల్లో పనులు చేస్తున్న కూలీలకు వడదెబ్బపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆ తర్వాత మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓఆర్ఎస్ ప్యాకెట్ నిల్వలను, వసతులను పరిశీలించి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎపిడాలమిస్ట్ డాక్టర్ జోషి పర్సన్, ఇన్‌చార్జి బాసిత్ ఖాన్, ఎంఎల్‌హెచ్‌పీలు వైదిలిలారెన్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామయ్య, స్టాఫ్‌నర్స్ సౌసిల్యా, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎంలు రేవతి, నాగేశ్వరి తదితరులున్నారు.

వేసవి దృష్ట్యా పిల్లలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన

ఆత్మకూరు : వేసవికాలం దృష్ట్యా పిల్లలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆత్మకూరు పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ చౌరస్తాలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లలను ఈత కోసం బావుల వద్దకు పంపొద్దని, స్నేహితులతో దూర ప్రయాణాలు వంటివి చేయొద్దని, పిల్లలను ఎక్కువగా ఎండలోకి పంపకూడదని వీలైనంత వరకు ఇండోర్ గేమ్స్ వంటివి ఆడే ప్రయత్నం చేయించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వొద్దని, వీటి వల్ల మంచి కంటే చెడు ప్రభావమే ఎక్కువగా అలవడుతుందన్నారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్‌రెడ్డి, కానిస్టేబుల్స్ భీమన్న, బాలరాజు, రాణిలు పాల్గొన్నారు.

● గోపాల్‌పేట : తల్లిదండ్రులు పిల్లలపై శ్రద్ధ వహించాలని చైల్డ్ హెల్ప్ లైన్ వర్కర్ రాజు అన్నారు. బుధవారం చెన్నూరు గ్రామంలో ఉపాధి కూలీలకు, మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు పని ధ్యాసలో పడి పిల్లలపై శ్రద్ధ పెట్టాలని, పిల్లలపై దృష్టి పెట్టలేకపోతే వారు చెడు అలవాట్లకు దగ్గరవుతారని, పిల్లలు కచ్చితంగా బడిలో ఉండాలని, ఉన్నత చదువులు చదువుకునేలాగా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీపీఎస్ సోషల్ వర్కర్ లక్ష్మమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ సుధాకర్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ గెలలకు పెరుగుతున్న ధర

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్ 3 : రైతులు పండిస్తున్న ఆయిల్ పామ్ గెలలకు రాష్ట్ర వ్యాప్తంగా క్రమంగా ధరలు పెరుగుతున్నట్లు జిల్లా హార్టికల్చర్ అధికారి సురేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో ఒక మెట్రిక్ టన్ను ఆయిల్ పామ్ గెల ధర రూ.12,525 పలికినట్లు తెలిపారు. డిసెంబర్‌లో రూ.12,534, ఈ ఏడాది జనవరిలో రూ.12,681 ధర లభించినట్లు ఆయన వివరించారు. ఫిబ్రవరి, మార్చిలో ఒక మెట్రిక్ టన్ను ఆయిల్ పామ్ గెలలకు ఏకంగా రూ.14,174 ధర పలికినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం అన్నివిధాలుగా ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. రైతులు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో

అమరచింత, ఏప్రిల్ 3 : మండలంలోని సింగంపేట, నందిమల్ల తదితర గ్రామాల్లో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో శ్రీనివాసులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు కలిగిన ప్రతీ కుటుంబానికి అధికారులు పని కల్పిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఈజీఎస్ అధికారులు రఘు, రఘుపతిరెడ్డి, మౌనికరెడ్డి, పంచాయతీ సెక్రటరీ భాస్కర్ తదితరులున్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

మదనాపురం, ఏప్రిల్ 3 : వరి కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఏపీఎం కృష్ణవేణి అన్నారు. బుధవారం మండలంలోని రామన్‌పాడు, మదనాపురం గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు తెచ్చిన ధాన్యంలో తేమ శాతం 16 ఉండేటట్లు చూసుకోవాలని, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.2203 ఉంటుందని తెలిపారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రేణుక, సీసీలు విజయలక్ష్మి, దయానంద్, అకౌంటెంట్ ప్రవళిక, రైతులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

వనపర్తి రూరల్, ఏప్రిల్ 3 : వనపర్తి జిల్లా కేంద్రంలో గల శ్రీకృష్ణదేవరాయ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను వివిధ కోర్సుల్లో సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈనెల 22 వరకు దరఖాస్తు చేసుకోవాలని, ఎంట్రన్స్ పరీక్ష మే 24న నిర్వహించనున్నామని పేర్కొన్నారు.

పెంచికలపాడులో క్రికెట్ పోటీలు ప్రారంభం

పెబ్బేరురూరల్, ఏప్రిల్ 3 : మండల పరిధిలోని పెంచికలపాడు గ్రామంలో పీపీఎల్-7 క్రికెట్ పోటీలను ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్యరెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం గ్రామ యువకులతో కలిసి క్రికెట్ ఆట ఆడి, క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం గ్రామ యువకులతో కలిసి గ్రామ సమస్యలను, ప్రభుత్వ పనితీరును అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్‌నాయుడు నివాసంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్‌రెడ్డి, పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు వెంకట్‌రాములు, సహదేవుడు, మహేశ్వర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, గోవిందు, విజయ్‌గౌడ్ ఉన్నారు.

ఈనెల 7న బీజేపీ కార్యకర్తల సమావేశం

ఆత్మకూరు, ఏప్రిల్ 3 : ఈనెల ఏడో తేదీన ఆత్మకూరులోని సాయివాణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబోయే బీజేపీ కార్యకర్తల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని మక్తల్ నియోజకవర్గ కన్వీనర్ కర్ని స్వామి, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అశ్విన్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.